ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం

సంక్షిప్తి

ఐ.పి.ఎస్.– శ్రీ అమిత్ గార్గ్, ఐ.పి.ఎస్. (ఆర్ఆర్:1993), అదనపు పోలీసు డైరెక్టర్ జనరల్, సి.ఐ.డి., ఆంధ్రప్రదేశ్ – 2016-2017 కాలపరిమితి (పొడిగించబడిన) కి గాను సెలవు ప్రయాణ రాయితీ పై సుల్తాన్పూర్, ఉత్తర్ ప్రదేశ్ రాష్ట్రం (స్వంత ఊరు) కి వెళ్ళుటకు అనుమతి మంజూరు – చేయుట.

సాధారణ పరిపాలన (ఎస్.సి – సి) శాఖ

జి.ఓ.ఆర్.టి సంఖ్య. 2704 తేది:27.12.2018

దిగువ వాటిని చదవండి:

పోలీసు డైరెక్టర్ జనరల్ (పోలీసు దళాధిపతి), ఆంధ్రప్రదేశ్ వారి లేఖ సంఖ్య. 1208/జి1/2018, తేది.21.12.2018 తో పాటు శ్రీ అమిత్ గార్గ్, ఐ.పి.ఎస్., అదనపు పోలీసు డైరెక్టర్ జనరల్, సి.ఐ.డి., ఆంధ్రప్రదేశ్ వారి లేఖ సంఖ్య.174/ఎ.డి.జి/ సి.ఐ.డి. -ఎపి/2018, తేది.21.12.2018

>><<

ఉత్తర్వు:-

శ్రీ అమిత్ గార్గ్, ఐ.పి.ఎస్., అదనపు పోలీసు డైరెక్టర్ జనరల్, సి.ఐ.డి., ఆంధ్రప్రదేశ్ వారు, వారి కుటుంబ సభ్యులైన (i) భార్య శ్రీమతి సుమిత శంకర్ గార్గ్ (51 సంత్సరాలు) మరియు (ii) కుమార్తె కుమారి ఆరుషి సన (22 సంత్సరాలు) తో కలిసి, 2016-2017 కాలపరిమితి (పొడిగించబడిన) కి గాను సెలవు ప్రయాణ రాయితీ పై తేదీలు 26.12.2018 నుంచి 31.12.2018 వరకు, సుల్తాన్పూర్, ఉత్తర్ ప్రదేశ్ రాష్ట్రం (స్వంత ఊరు) కి, పోలీసు డైరెక్టర్ జనరల్ (పోలీసు దళాధిపతి), ఆంధ్రప్రదేశ్ వారు మంజూరు చేయు సెలవును వినియోగించుకొంటు, వెళ్ళుటకు అనుమతించడమైనది.

2. సదరు అధికారికి తెలియచేయునది ఏమనగా, ప్రస్తుతం అమలులో ఉన్న నిబంధనలను అనుసరించి శ్రీ అమిత్ గార్గ్, ఐ.పి.ఎస్., అదనపు పోలీసు డైరెక్టర్ సి.ఐ.డి., ఆంధ్రప్రదేశ్ మరియు వారి కుటుంబ సభ్యులు విమాన ప్రయాణము (అతిచవకైన) లేక రైలు మొదటి తరగతి (ఎసి), లేక పర్యాటక శాఖ/ ప్రభుత్వరంగ సంస్థ /రాష్ట్ర రవాణా సంస్థలు, ఇతర ప్రభుత్వ , స్థానిక సంస్థలచే నడపబడుతున్నవాహనములు ఉపయోగించుకొనవచ్చును. భారత ప్రభుత్వము జారి చేసిన ఓ.ఎం.నం.31011/34/86-ఎస్టాబ్లిష్మెంట్ (ఎ), తేది.05.02.1987నందు ప్రైవేట్ బస్సులు, టాక్సీల నంద ప్రయాణించు సౌలభ్యమును ఉపసంహరించినందున సదరు అధికారి ప్రైవేట్ బస్సులు, టాక్సీల యందు ప్రయాణించినచో ఆ బిల్లులు ప్రభుత్వముచే చెల్లించబడవు. భారత ప్రభుత్వము జారి చేసిన ఓ.ఎం.నం.31011/3/2018 - ఎస్టాబ్లిష్మెంట్ (ఎ), తేది.20.09.2018 ప్రకారము సదరు అధికారి విమానములో పర్యటించడానికి ప్రతిపాదించినచో , ఎల్ టి సి-80 యొక్క గరిష్ట ఛార్జీల పరిమితికి లోబడి ఎయిర్ ఇండియా లో కానీ లేదా ప్రైవేటు ఎయిర్ లైన్స్ నందు కానీ ప్రయాణించవచ్చును. భారత ప్రభుత్వము జారి చేసిన ఓ.ఎం.నం.31011/2/2006- ఎస్టాబ్లిష్మెంట్ (ఎ), తేది.09.09.2009 ప్రకారం సెలవు ప్రయాణ రాయితీని ఉపయోగించుకొను సమయములో విమాన ప్రయాణాలపై అయ్యే ఖర్చులను తిరిగి చెల్లించడం విషయములో, సదరు అధికారి అర్హత తో సంబందము లేకుండా ఎకానమీ క్లాసు ప్రయాణమునకు అగు ఖర్చుకు పరిమితం చేయబడును.

3. సదరు అధికారి మరియు వారి కుటుంబ సభ్యులు మంగళగిరి నుండి సుల్తాన్పూర్, ఉత్తర్ ప్రదేశ్ రాష్ట్రం మరియు తిరుగు ప్రయాణము నందు ఏ మార్గమున ప్రయాణించినను మరియు ఎచట బస చేసినను ప్రభుత్వమువారు యిచ్చు సహాయము సదరు ప్రాంతముల మధ్యనేరుగా దగ్గరి మార్గముద్వారా ప్రయాణించుటకు అగు మొత్తమునకు మాత్రమే పరిమితము చేయబడును.

4. చెల్లింపులు మరియు లెక్కలు అధికారి, ఆంధ్ర ప్రదేశ్, విజయవాడ వారు సదరు అధికారి రికార్డును సరిగ్గా తనిఖీ చేసి అవసరమైన చర్య తీసుకోగలరు.

(ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర గవర్నర్ గారి ఉత్తర్వుల మేరకు వారి పేరు మీదుగా జారీ చేయటమైనది)

అనిల్ చంద్ర పునేఠ

ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి

క్రింది వారికి:

శ్రీ అమిత్ గార్గ్, ఐ.పి.ఎస్., అదనపు పోలీసు డైరెక్టర్ సి.ఐ.డి., ఆంధ్రప్రదేశ్

(పోలీసు డైరెక్టర్ జనరల్ (పోలీసు దళాధిపతి), ఆంధ్రప్రదేశ్ వారి ద్వారా)

పోలీసు డైరెక్టర్ జనరల్ (పోలీసు దళాధిపతి), ఆంధ్రప్రదేశ్

చెల్లింపులు మరియు లెక్కలు అధికారి , ఆంధ్ర ప్రదేశ్, విజయవాడ.

నకలు ప్రతి

ప్రధాన గణకుడు (ఎ & ఇ), ఆంధ్రప్రదేశ్, హైదరాబాద్.

// ఉత్తర్వుల మేరకు జారీ చేయటమైనది //

విభాగాధికారి (ఎస్. సి)